తిక్క చావు

శ్రీ పోతుకూచి సాంబశివరావు

అన్నగారి కూతురు వెంకటలక్ష్మి పెళ్లి పేరుచెప్పి, గౌరీనాథంగారు, ఆయన అల్లుడు రమణయ్య, ఆయన చుట్టాలు అంతా ఒకచోట కలుసుకోడం తటస్థించింది. రమణయ్యకోపిష్ఠి, తిక్కమనిషి అనీ, పెళ్లాన్ని చావగొట్టి, చీటికిమాటికి వదిలేస్తానని, బెదరిస్తాడనీ, చిన్న చిన్న విషయాలకు పేచీ పెంచుకుని ఉగ్రుడై పోతాడని అందరికీ తెలుసు. పెళ్లికి వచ్చిన జనమంతా రమణయ్యను చూసి బెదురుతూ దూరంగా ఉండసాగారు. అందుచేత రమణయ్య ఒంటరిగా కాలక్షేపం చెయ్యవలసివచ్చింది. తన ఎదురుగుండా పెళ్లివారంతా ఖులాసాగా ఉండడం, తాను ఒంటరిగా ఉండడం, రమణయ్యకు ఉడుకుమోతుతనం కలిగించింది. పలకరించినా, అతని దగ్గరికి ఎవ్వరూ రావడం మానేశారు.

పెళ్లివారంతా తననుంచి దూరంగా ఉండడానికి కారణం తనమామగారే అందరికీ తానుతిక్కమనిషని చెప్పి ఉంటాడని అనుమానం కలిగింది. నల్గురిలోనూ మామగారిని అభాసుచేసి, అందరి సానుభూతి తను పొందాలని రమణయ్య నిశ్చయించుకున్నాడు.

పెళ్లి హడావిడిలో కంగారుగా తిరుగుతున్న గౌరీనాథంగారి దగ్గరికి రమణయ్య వెళ్లి 'మామగారూ! మీతో చాలా జరూరు పనుంది' అన్నాడు కోపంగా. గౌరీనాథంగారు పెళ్లి హడావిడిలో అన్యమనస్కులై వినిపించుకోలేదు. మళ్లీ రమణయ్య రెట్టించి కోపంగా పిలిచేసరికి గౌరీనాథంగారు హడలుతూ 'ఏమిటోయి రమణయ్యా' అన్నారు. 'నా పెళ్లిలో మీకు నాలుగు వందలు రూపాయిలు దాచమనియిచ్చాను. అవి తక్షణం నాకు కావాలి' అన్నాడు రమణయ్య. 'ఆ డబ్బు బ్యాంకులో వుంది. కావాలంటే రెండురోజుల్లో యిస్తాలే' అన్నారు గౌరీనాథంగారు.

'మీరు ఎప్పుడూ యిల్లాగే అంటున్నారు డబ్బు బ్యాంకులో వేశాననక పోతే, వాడేసుకున్నానని చెప్పరాదూ' అన్నాడు రమణయ్య వేగిరపెంచుతూ.

గౌరీనాథంగారి మనస్సు చివుక్కుమంది. నిజంగా ఆయన డబ్బు బ్యాంకిలో వేశాడు. రమణయ్య ఏదో ఉద్యోగం చేస్తున్నాడుగదా, యీ డబ్బుకూడా యిస్తే ఖర్చుపెట్టేస్తాడని, ఆయన యివ్వ ఆలస్యంచేయడం మొదలుపెట్టారు. అల్లుడు తనమీద టబ్బుతినేసే నింద వేస్తాడని అనుకోలేదు.

'నీ డబ్బు తప్పకుండా రెండు రోజులలో యిస్తానోయి' అన్నారు గౌరీనాథంగారు నెమ్మదిగా.

రమణయ్య అరిచాడు. 'నా డబ్బు తక్షణం నాకిచ్చిచేయండి. లేకపోతే నాకీ సంసారం అక్కర్లేదు. మీ పిల్లని మీరు తీసుకుపొండి' అని రుసరుసలాడుతూ జందాలు పుటుక్కున తెంపేసి, గల్లంతు చేయసాగాడు. పెళ్ళివారంతా చుట్టూ మూగారు. కొందరు మొదట గౌరీనాథంగారు డబ్బు వాడేసుకున్నారేమో అని రమణయ్య మీద జాలిచూపారు. రమణయ్య పెళ్ళిపందిటిలో జందాలు తెంపేసి, పిల్లతో కాపురం చెయ్యనని బెదరిస్తొంటే కొందరు పెద్దమనుష్యులకు కోపంవచ్చి 'ఏమిటోయి రమణయ్యా, ఆయన రెండు రోజులలో డబ్బిస్తానంటూంటే యీ గందరగోళము ఏమిటని?' అని నాల్గుచీవాట్లు వేశారు. రమణయ్యకు మరీ కోపం వచ్చింది; పెళ్లి జనమంతా తన మామగారి పక్షం మాట్లాడుతున్నారని.

ఇది పనిగాదని రమణయ్య ధుమధుమలాడుతూ ప్రక్కనున్న బంధువుల ఇంటికి వెళ్ళిపోయాడు. రాత్రి భోజనంకు రమ్మని ఎంతోమంది ఎన్నోవిధాల బ్రతిమాలారు. కాని రమణయ్య 'ససేమిరా' అని మొండి పట్టుపట్టి, పడుకున్నాడు. మొండిమనిషిని యింక సమాధానపరచడం కష్టమని, ఎవరూ రమణయ్యను భోజనం చెయ్యమని గట్టిగా పట్టుపట్టలేకపోయారు.

తెల్లవారగానే రమణయ్య మంచంమీద మూల్గుతూ ఉన్నాడు. ఎవరువచ్చి పలకరించినా మాట్లాడడం మానేశాడు. మూపు వంకర తిరిగింది. కాళ్ళుచేతులు నిటారుగా కర్రల్లా ఉన్నాయి. పళ్లు బిగిసిపోయి పెదిమలు ముడుచుకుపోయాయి. యీ స్థితిలో రమణయ్య కనిపించేసరికి, అతని బంధువులకు భయంవేసి, గౌరీనాథంగారి దగ్గరకు పరుగెత్తుకువెళ్ళి 'ఏమండోయి! మీ అల్లుడి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. చనిపోతున్న లక్షణాలు కనిపిస్తున్నాయి' అన్నారు. గౌరీనాథంగారు హడలిపోయారు. అల్లుడికి ఇంతలో ఏమి ముంచుకువచ్చిందని, కంగారుగా, పెళ్లియింట్లో పని మానేసి రమణయ్య దగ్గరకు పరుగెత్తారు. యీ సంగతివిని పెళ్ళివారంతా గౌరీనాథంగారి వెంబడి నడిచారు.

రమణయ్య మంచంమీద మూల్గుతూ ఉన్నాడు. పళ్లు పటపటలాడుతున్న శబ్దం వినిపిస్తూంది.

'ఏమిటోయి! రమణయ్యా!' అన్నారు గౌరీనాథంగారు.

రమణయ్య గట్టిగా మూల్గడం మొదలుపెట్టాడు.

'చ...చ్చి...పో...తు...న్నా...ను' అనిననుగుతూ బాధతో అన్నాడు రమణయ్య

'రాత్రి భోజనం మానేయడంవల్ల నీరసంగా ఉందేమో! కాస్త కాఫీ త్రాగు' అన్నారు గౌరీనాథంగారు.

రమణయ్య మాట్లాడలేదు. మరీ బాధగా మూల్గడం మొదలుపెట్టాడు. రమణయ్య పెదిమలు బిగిసిపోయి ఉండడంవల్ల గౌరీనాథంగారు కాఫీ కూడ అతని గొంతుకలో పోయలేకపోయారు. బంధువులు ఎవరు పలకరించినా రమణయ్య గట్టిగా మూల్గటం తప్ప సమాధానం యివ్వడం మానేశాడు. ఇది చూసి నిజంగా రమణయ్యకు ఆఖరి ఘడియలు దగ్గర పడ్డాయనుకుని కొందరు బంధువులు 'పాపం! రమణయ్య ఎంత మంచివాడు. చనిపోతున్నాడు!!' అని సానుభూతి చూపించారు.

రమణయ్య మూల్గు మరీ ఎక్కువైంది. ఇది చూసి, గౌరీనాథంగారు హడావిడిగా పోయి ఆ వూళ్ళో ఉన్న డాక్టరును పిలుచుకు వచ్చారు.

డాక్టరుగారు రమణయ్యను ఆపాదమస్తకం పరీక్ష చేశారు. ఆయనకు చనిపోయేటంతటి రోగలక్షణా లేవీ రమణయ్యలో కనిపించలేదు. నాడి చూస్తే, కొద్ది నీరసం చూపించినా, పోతకలా కొట్టుకుంటూంది. రమణయ్య మూల్గు క్రమంగా ఎక్కువైపోతూంది.

డాక్టరుగారికి రమణయ్య రోగానికి ఏ మందుయివ్వాలో అర్థంకాలేదు. అయినా నీరసం తగ్గడానికి మందు కలిపి నోట్లో పొయ్యబోయారు. రమణయ్య పెదిమలు గట్టిగా బిగించబడి ఉన్నాయి. ఎంతశక్తి ఉపయోగించినా, రమణయ్య నోరు పెకలలేదు.

డాక్టరుగారు పిచ్చి వాళ్ళకుకూడ చికిత్స చేయడం తెలుసు. తన ఆసుపత్రిలో పిచ్చివాళ్లెవరైనా మందు త్రాగక అల్లరి చేస్తే, గట్టిగా తన్ని, మందు తాగించడం ఆయనకు అలవాటు. ఆ అలవాటైన పద్ధతిలో, డాక్టరుగారికి ఏమీ తోచక, రమణయ్య రోగం బాగా అర్థంకాక, బలవంతాన్ని అతన్ని కూర్చోపెట్టి, ఎడాపెడా, నాల్గువేళ్లూ అంటుకునేటట్టు చెంపలుగట్టిగా వాయించారు 'మందు త్రాగమని' అరుస్తూ.

అంతవరకూ చనిపోయే లక్షణాలు చూపిస్తున్న రమణయ్య 'బాబోయి! డాక్టరుగారూ! కొట్టకండి. బాబోయి! మందు త్రాగుతా!' అని మంచమీదనుంచి గబుక్కునలేచి ఒక్క గెంతు గెంతాడు. యీ విచిత్రం అంతా చూసి పెళ్లివారు గొల్లుమని నవ్వసాగారు.

డాక్టరుగారికి రమణయ్యరోగం గబుక్కున అర్థం అయింది. ఇది ఒకవిధమైన తిక్కగాని మరేమీ గాదని రమణయ్య నడ్డిమీద యింకో రెండు గుద్దులుగుద్ది, బలవంతాన భోజనం తినిపించి, రమణయ్య నీరసం పోగొట్టాడు.

పదిమందిలోను రమణయ్య చూపిన విచిత్రప్రవర్తనచూసి గౌరీనాథంగారు 'ఇటువంటి అల్లుడు నా కర్మకొద్దీ దొరికాడని' బాధపడి చిన్నపుచ్చుకున్నారు. 'నీ అల్లుడికి ఏ రోగం లేదోయి. దొంగ రోగం కాని' అన్నారు డాక్టరుగారు నవ్వుతూ గౌరీనాథంగారితో. రమణయ్యను చూసి, పెళ్ళివారంతా ఫక్కుమని అదే నవ్వడం మొదలుపెట్టారు. పెళ్లివారంతా మెల్లిగా వెళ్లిపోయాక 'యీగోడవంతా ఏమిటి రమణయ్యా,' అని నేనడుగుతే చచ్చినట్లు

(25-వ పేజీ చూడండి)



సరస్వతి శిలాప్రతిమ

—శ్రీ పి. నాగేశ్వర రావుగారు రచించిన రేఖా చిత్రం

రూపాయిల చొప్పున సంవత్సరానికి 18 రూపాయలు.

మొత్తం సంవత్సరానికి తగ్గింపబడిన ఖర్చు—450.

* * *

'నెయ్యి వాసనగా వుంది' అన్నాడు హనుమంతరావు.

'నాకు వెయ్యకు' అని వుట్టిఅన్నమే తిన్నాడు మధు. మిగిలినవాళ్లు ఒక్కొక్క బొట్టు వేయించుకున్నారు. చిన్నపిల్ల రమమాత్రం యథాప్రకారంగా పేచీపెట్టి చాలా నెయ్యివేయించుకుని పిసికి పారేసింది మింగుడుపడక.

'మజ్జిగ నాలుక చిల్లుపడేట్టుంది' అంది పెద్దపిల్ల.

'వాసనకూడాను' అన్నాడు రెండోవాడు. గ్లాసులో మజ్జిగపోయించుకుని కొంత్త వుప్పుకలుపుకొని త్రాగేశాడు. అంతా అతన్ని అనుకరించారు.

రాత్రి పచ్చడీ మెతుకులేకాకుండా వాసన నెయ్యి, గొల్లమజ్జిగతో పాపం పిల్లలు తినలేకపోయారు. ఎలాగో ముగించుకుని యివతలపడ్డారు. పనులన్నీ చేసుకొని తల్లివచ్చి కూర్చుంది. పెద్దపిల్లలు ముగ్గురూ దగ్గరచేరారు. ఆ కబురూ యీ కబురూ చెప్పినట్టే చెప్పి 'అమ్మా, మనం వేసుకున్న పద్ధతి అంత బాగా లేదు. మరో పద్ధతిగా చేసుకుందాం' అన్నారు.

'ఏమిటాపద్ధతి' అంది తల్లి.

'వెనకటి పేతి మనిషి దగ్గరే నెయ్యి పుచ్చుకుందాం. యెటొచ్చీ వెనక కొనేటంత కాకుండా అందులో సగంమాత్రమే పుచ్చుకుందాం' అన్నాడు పెద్దవాడు.

'పాలు ఒక్క సేరుపుచ్చుకొని మజ్జిగ చేసుకుని పోసుకుందాం. గొల్లమజ్జిగ పోసుకోలేం బాబూ' అంది పెద్దపిల్ల.

ఇంతలో రెండోవాడు అందుకుని 'అమ్మా రెండుపూట్లూ కూరవుంటేకాని తినలేను. ఇదివరకంతంత కాకుండా కొంచెం కొంచెం వండు' అన్నాడు.

'కాఫీ లేక తలనొప్పివచ్చింది. ఒక్కపూట తాగుదాం' అంది తల్లి.

సబ్బు లేక మొహం జిడ్డుగా వుంటోంది. నెలకి ఒక్క సబ్బు జాగర్తగా వాడుకుందాం' అంది పెద్దపిల్ల.

'ఇదివరకు కమిటీవారు తగ్గించుట కేర్పాటుచేసింది 450 రూపాయలు. కొత్త పద్ధతివల్ల సాలుకు 225 రూపాయలు తగ్గుతాయన్నమాట' అంది తల్లి.

'రైటే' అన్నారు మితవ్యయం కమిటీ వారు.

'ఇంతవరకు బాగానే వుంది. గాని, మనం డబ్బు సంపాదించే సాధనాలు ఆలోచించాలి. చిల్లరబాకీలు తీర్చెయ్యాలి ముందు' అంది తల్లి.

'బుచ్చెయ్యగారిని బదులడిగితే సరి' అన్నాడు రెండోవాడు.

'వాడు అప్పు యిచ్చాడంటే మర్నాడు మన పెరటిగోడకి గుమ్మం కొట్టించి మన నూతిలో నీళ్లు తోడ్డం ప్రారంభిస్తాడు. వాళ్లకి నుయ్యి లేదు. మనం నోరెత్తడానికి వీల్లేదు. అప్పిచ్చాడాయె' అంది తల్లి.

'నిజమే' అన్నారు పిల్లలు.

'మన పొరుగు నరసింహంగారిని అడిగితేనో' అంది పెద్దపిల్ల.

'పెద్ద విశాలభావాలూ అవీ వున్నాయనీ పెద్దమనిషనీ పేరేగాని ఆయనకున్న సంకుచితభావాలెవ్వరికీ లేవు. అదీగాక ఆయన అయినవాళ్లకుపకారం చెయ్యడు' అంది తల్లి.

'అల్లాగా!' అని ఆశ్చర్యపోయారు పిల్లలు.

'పోనీ రామయ్యగారినడుగుదాం' అన్నాడు రెండోవాడు.

'ఆయనదగ్గర పుచ్చుకోవడంకంటె వుంటేతిని, లేకపోతే పస్తుపడుకోడం మంచిది. ఆయన అప్పయిచ్చాడంటే వాళ్ల కొంప అమ్మిద్దామనే వుద్దేశంతోనే. గుండెల్లేని మనిషి' అంది తల్లి.

'అబ్బా, అంత దుర్మార్గుడా!' అని చీదరించుకున్నారు పిల్లలాయన్ని.

'పోనీగాని అంచాలు పడితేనో" అన్నాడు పెద్దవాడు.

'తప్పు, తప్పు' అంది తల్లి.

'తమ్ముడి పాతపత్రిక లమ్మేసి కొత్తవి కొనక పోతేసరి' అంది పెద్దపిల్ల తమ్ముడు శ్రీనివాసు నుద్దేశించి.

ఆ అబ్బాయి కొనని పిల్లల పత్రిక లేదు.

'అక్కకి రిబ్బన్లు, పువ్వులు, గాజులు రంగు ధారాలు కొనకపోతేసరి' అన్నాడు అక్కగారి మీద - తనకు పత్రికలు కొనవద్దందని కోపంతో శ్రీనివాసు.

'నాన్న షైళ్లు తయారుచెయ్యడం మానేస్తే కొంత సొమ్ము మిగులుతుంది' అన్నాడు రెండోవాడు.

'నాన్న తెచ్చిన రిబ్బనుండ అమ్మేత్తేనో' అంది రమ. ★

తిక్క చావు

(13–వ పేజీ తరువాయి)

నటిస్తే నాకు మామగారు డబ్బు యివ్వక పోవడంవల్ల బెంగతో చచ్చిపోతున్నానని అందరూ ఆయన్ని చీవాట్లు పెడతారనుకున్నాను గాని, డాక్టరు వచ్చి యిల్లా చావగొడతాడనుకోలేదు' అన్నాడు రమణయ్య వెర్రిమొగం పెట్టి. 'తేలుకుడితే దవడమీద కొట్టి కొంతమంది మంత్రం వేస్తారు చూశావూ, అల్లాగే డాక్టరుగారు కూడ ఒక్క దవడ దెబ్బతో నీ చావుకు మంత్రం వేశారు బావా!' అంటూ గౌరీనాథంగారి అబ్బాయి రమణయ్యను వేళాకోళం చేశాడు. ★

రాజూ - పేదా
వెల రూ 2-0-0
తపాలాఖర్చు ప్రత్యేకము
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1

విజయవాడ బ్రాంచి: 16/46, నాగేశ్వరరావు పంతులురోడ్డు, సత్యనారాయణపురము
మా అపూర్వమైన ఔషధముల జాబితాలకు వ్రాయండి.